## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.16.07-2018.**

## బ్యాంక్‌ను నకిలీ పత్రాలతో మోసం చేసిన కేసులో నిందితులకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.164/2006 సెక్షన్ 420, 468, 471 ఐ.పి.సి.** కేసులో నిందితులైన విజయవాడకు చెందిన 1) దాసరి సతీష్(35), 2) అనంతనేని శిరామకృష్ణ(42), 3) చిగురుపాటి రామలింగేశ్వర రావు(45), 4) చిగురుపాటి మన్మద రావు(42)కు ది.16.07.2018న 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న ముద్దాయిలు గవర్నర్ పేట పరిధిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు పటమటలో అపార్ట్‌మెంట్ నిర్మించుటకు గాను తప్పుడు పత్రాలను చూపించి బ్యాంకు నందు 2004 సంవత్సరంలో సదరు బ్యాంక్ నందు రూ.30 లక్షలు లోను పొంది కొంత కాలం తరువాత లోను నగదును సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు అనుమానం వచ్చి వారు పటమటలో నిర్మించుచున్న అపార్ట్ వద్దకు వెళ్ళి విచారించి మరియు పత్రాలను పరిశీలించగా సదరు పత్రాలు నకిలీవి అని తెలసి ది.04.09.2006లో గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్‌లో పై నిందితులు తప్పుడు పత్రాలను సృష్టించి బ్యాంకు వారి ద్వారా రూ.30 లక్షలు నగదును తీసుకుని బ్యాంకును మోసగించినట్లుగా బ్యాంక్ మేనేజర్ శ్రీ కిలారి మధుసూదన రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీమతి సహేరా గారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయగా, పై ముద్దాయిలు లోనుగా తీసుకున్న నగదును కొంత కాలం తరువాత తిరిగి బ్యాంక్‌కు చెల్లించడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా పై నిందితులు బ్యాంకును తప్పుడు పత్రాలు చూపి మోసం చేసినందుకు గాను విజయవాడకు చెందిన 1) దాసరి సతీష్(35), 2) అనంతనేని శిరామకృష్ణ(42), 3) చిగురుపాటి రామలింగేశ్వర రావు(45), 4) చిగురుపాటి మన్మద రావు(42)పై కేసు నిరూపించ బడటంతో, 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.తిరుమల రావు గారు, ఈ రోజు అనగా ది.16.07.2018న నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ యమ్.డి. హమీద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, నలుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---